కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావును శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ గురువారం కలిశారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షం లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కేసీఆర్‌ను గాంధీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పార్లమెంటు ఎన్ని కల్లో పార్టీ విజయానికి కష్టపడాలని సూచించారు.

చేయూత



రాయదుర్గం: నానక్‌రాంగూడలోని అంగన్‌వాడీ కేంద్రాలకు స్థానిక నాయకుడు సంజీవరెడ్డి చేయూత ఇచ్చారు.నానక్‌రాంగూడలో ప్రభుత్వ పాఠశాలలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవన్‌లో మరొక అంగన్‌వాడీ కేంద్రం ఉన్నాయి. ఈ కేంద్రా లకు డోర్ మ్యాట్‌లను, వాటర్ క్యాన్లను అంగన్‌వాడీ టీచర్లకు అందించారు.

మోడల్ రోడ్డేనా..?

- మొదటిదశ సరే.. రెండోదశ ఎప్పుడో..
- సర్వీస్ రోడ్డుకు స్థల సేకరణ ఏదీ..
- ఖాజాగూడ –నానక్‌రాంగూడ రోడ్డు దుస్థితి

అబ్బురపరిచే రహదారి నిర్మాణం.. ఆశించిన స్థాయిలో పూర్తికాక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదీ మధురానగర్ దాబా కూడలి నుంచి ప్రశాంత్‌హిల్స్ గేటు, ఖాజాగూడ మీదుగా ఔటర్ రింగురోడ్డు అండర్‌పాస్ వరకు నిర్మించిన రహదారి దుస్థితి.



ఖాజాగూడలో మోడల్ రహదారి

రాయదుర్గం: ఔటర్ రింగురోడ్డు, ఐటీ కారి డార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా, బస వతారక నగర్, కేశవనగర్, నార్సింగి లాంటి ప్రాంతాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన దారి. దీం తో ఈ మార్గం గుండా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనికి తోడు ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కూడా ఇదే రోడ్డులో ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన మార్గం కావడంతో మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ఆరె కపూడి గాంధీ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు.

మోడల్ రోడ్డు వివరాలు..

మోడల్ రోడ్డు నిర్మాణం మొదటి దశ కోసం రూ.45 కోట్లు వెచ్చించారు. ఈ నిధులతో ఆరులేన్ల రోడ్డు, సెంట్రల్ డివైడర్, గ్రీనరీ, రోడ్డుకు ఇరువైపులా లైటింగ్ పనులు పూర్తి చేశారు. అంతేకాకుండా మధురానగర్‌లోని దాబా కూడలి నుంచి నానక్‌రాంగూడా వరకు రహదారి నిర్మించారు. ఈక్రమంలో రెండో దశలో భూసేకరణ చేపట్టి సర్వీసు రోడ్డు, డక్ట్, డ్రైనేజీ కాల్వలు, ఫుట్‌పాత్‌లు నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే, ఇప్పటి వరకు భూసేకరణ చేయలేదు. తాజాగా సైకిల్ ట్రాక్, ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టి మధ్యలో నిలిపివేశారు.

సాఫీగా రాకపోకలు..

గతంలో సింగిల్ రోడ్డులో వాహనాల రాక పోకలకు ఇబ్బందులు కలిగేవి. ప్రస్తుతం రాక పోకలు సాఫీగా జరుగుతున్నాయి. అయితే, ఆరంభంలో రోడ్డు తవ్వి పైప్‌లైన్ తొలగించగా ఇప్పటికీ పనులు కొనసాగించలేదు. మోడల్ రోడ్డు నిర్మాణంలో మధురానగర్ ప్రాంతంలో ఇప్పటి వరకు రహదారికి ఒక వైపు కూడా ఎలాంటి విస్తరణ పనులు చేపట్టకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం మధురానగర్‌లో విస్తరణ కోసం ప్రధాన రోడ్డును తవ్వారు. ఈ సమ యంలోనే రోడ్డు పక్కనున్న బోరుతో అనుసం ధానం చేసిన పైప్‌లైన్‌ను తొలగించారు. ఈ పైప్‌లైన్ బస్తీలోని మినీ ట్యాంక్‌లకు బోరు నీటిని సరఫరా చేసేది. అయితే, పైప్‌లైన్ ఇప్పటి వరకు వేయకపోవడం అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆగిన నిర్మాణ పనులు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు ఇరువైపులా రూ.10 లక్షల వ్యయంతో ఈ మోడల్ రోడ్డులో సైకిల్ ట్రాక్, ఫుట్‌పాత్‌లు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. అం తేకాదు ఆగమేఘాల మీద ఈ పనులను మధురానగర్‌లో ప్రారంభించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్ రావడంతో పనులు నిలిపి వేశారు. ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వం మార డంతో ఈ పనులు ఎప్పుడు మొదలవుతా యోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి పోవడంతో రోడ్డు పక్కన నడకదారికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని వారు చెబుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి వెంటనే మోడల్ రహదారిలో సర్వీస్ రోడ్డు పూర్తయ్యేలా చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హఫీజ్‌పేట్ : పాపిరెడ్డి కాలనీ, హఫీజ్‌పేట్, మదీనాగూడ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేం దర్ పేర్కొన్నారు.

- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంట వరకు ప్రేమ్‌నగర్ వెనుక వైపు, రోలింగ్ మిడోస్, సీఎం తోటవైపు, 100 ఫీట్ రోడ్డు ఇరువైపులా విద్యుత్ ఉం డదని తెలిపారు.
- మార్తాండనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి ఉదయం 11.30 గంటల వరకు మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ మెయిన్ రోడ్డు, ప్రేమ్‌నగర్ బి బ్లాక్, ప్రేమ్‌నగర్ వెనుక వైపు, హనీఫ్ కాలనీ ఏరియాలలో..
- ప్రేమ్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రేమ్‌నగర్ వెనుక, 100 ఫీట్ రోడ్డు ఇరువైపుల, హఫీజ్‌పేట్, మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ బి బ్లాక్, హనీఫ్ కాలనీ ఏరియాలలో..
- ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ల్యాండ్‌మార్క్ రెసిడెన్సీ, ఆర్టీసీ కాలనీ, జెనిసిస్ స్కూల్, తులసీరాం చాంబర్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

హఫీజ్‌పేట్‌లో..

హఫీజ్‌పేట్: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేఎస్ఆర్ రోడ్డు, రోడ్డు నెంబర్ 2,4,6,8,9,20,12 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు.

- పీజేఆర్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పీజేఆర్ ప్రాంతం, రోడ్డు నంబర్ 1,3,5,7,10,12 ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్ : మయూరినగర్, రాంనరేష్‌నగర్ ఫీడర్ల పరిధిలో.. శుక్ర వారం విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ హరీష్‌సింగ్ తెలిపారు. మయూరినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఓల్డేజ్ హోం,మిత్రహిల్స్, ప్రశాంత్‌నగర్, ఎఎస్‌రాజ్ నగర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, వర్టెక్స్ ప్రైమ్, అదేవిధం గా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 11కేవీ మయూరినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుం డి సాయంత్రం గంటల వరకు మయూరినగర్, ఎస్‌బిఐ బ్యాంక్ లైన్, ఓల్డేజ్ హోం ఆపోజిట్ ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

మయూరినగర్, వికాస్ సబ్‌స్టేషన్ పరిధిలో...

మయూరినగర్, వికాస్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 1 గంట నుండి 1.20 వరకు 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలోని లక్ష్మీ నగర్, దోవా కాలనీ,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మధ్యాహ్నం 2 గంటల నుండి 2.30ల వరకు కేంద్రీయ విహార్ ఫీడర్ పరిధిలోని మయూ రినగర్ పార్క్, కొలంబస్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్‌కు అంత రాయం ఏర్పడుతుందని తెలిపారు.

సఫ్దార్‌నగర్‌లో వర్షపునీరు, మురుగు నిల్వకుండా చూడాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సఫ్దార్‌నగర్‌లో పర్యటించి స్థానిక మహిళలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దార్‌నగ ర్‌లో కొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను కార్పొరేటర్ సబిహా బేగంతో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం పరిశీలించారు. సఫ్దార్‌నగర్ ఈ బ్లాక్‌లో రోడ్డుకు దిగువ భాగాన ఉన్న మసీదు వైపు లోతట్టు ఉండటంతో వర్షాకాలంలో రోడ్డు వేస్తే మసీదు వైపు ఇళ్లు మునిగిపోయే అవకాశం ఉంటుందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికా రులతో ఎమ్మెల్యే మాట్లాడి రోడ్డుకు సమానం గా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని చేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సఫ్దార్‌నగర్ ఈ బ్లాక్‌లో మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేసి కనెక్షన్లు మాత్రం ఇవ్వ లేదని పలువురు మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటర్ వర్క్స్ అధి కారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీ న్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మూసాపేట: పవర్‌నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ శం కర్ తెలిపారు. గురువారం పవర్‌నగర్, శివశంక ర్‌నగర్, మూసాపేట ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.. ఇందు విల్లాస్, ఇందు అపార్టుమెంట్ ప్రాంతాల్లో 2.30 నుంచి 4.30గంటల వరకు విద్యుత్ సర ఫరా ఉండదన్నారు.

రేపు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎస్‌కేఎస్ఆర్ గార్డె న్స్‌లో ఈనెల 3వ తేదీ ఉదయం 11గంటలకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరగనుందని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ మం త్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విచ్చేయనున్నారని పేర్కొన్నారు.

రేపు విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

కూకట్‌పల్లి: ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశం మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సోషల్ ఉపాధ్యాయ ఫోరమ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన కూకట్ పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు ప్రతిభా పరీక్ష (టాలెంట్ పరీక్ష) నిర్వహిం చనున్నట్లు ఫోరమ్ ప్రతినిధులు మదన్‌రెడ్డి, శివాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతి పాఠశాల నుంచి తెలుగు, ఇం గ్లిష్ మాధ్యమాలకు ఒక్కొక్కరు చొప్పున పాల్గొ నాలని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10గంట లకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

జేఎన్‌టీయూహెచ్ పరిశోధన విభాగాధిపతిగా ప్రొ. వెంకటేశ్వరరావు



ప్రొ. ఎస్.వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ నాయకులు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సి టీలో పరిశోధన విభాగాధిపతిగా ప్రొఫెసర్ ఎస్. వెంకటేశ్వరరావు నూతన పదవీబాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ హెచ్ జేఏసీ నేతలు, విద్యార్థులు ఆయన చాంబ ర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా జేఎన్‌టీయూహెచ్ చైర్మన్ బొట్ల భిక్షపతి మాట్లాడుతూ.. పరిశోధన విద్యార్థు లకు పరిశోధన పట్ల అవగాహన కల్పిస్తూ సమా జంలోని పలు సమస్యలపై స్పందించి శాస్త్ర సాంకేతిక నూతన పరిశోధనలను అందించేం దుకు తమ వంతు కృషి చేయాలని కోరా మన్నారు. పరిశోధన విభాగం డైరెక్టర్ ప్రొ. వెం కటేశ్వరరావు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో పరిశోధన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు సౌకర్యాలు సమకూర్చి తన వం తు బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సం దీప్, సెక్రటరీ ప్రణయ్, తేజ, కిరణ్, చం ద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి పాలాభిషేకం



మూసాపేట: తెలంగాణ రాష్ట్రానికి రూ.వేల కోట్లు కేటాయించిన సందర్భంగా ప్రధాని మోదీకి బీజేపీ నాయకులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా గురువారం భరత్‌నగర్ కాలనీలో మూసాపేట డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి అజయ్ భరద్వాజ్ నాయీ ఆధ్వర్యం లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీసీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ పోలాకి ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూక ట్‌పల్లి బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు పిట్ల మనోహర్, డాకయ్య, యాదగి రి, కిషోర్, మహిళా నాయకురాలు జానకీ, రాజేశ్వరి, నాయకులు అభిలాష్, వెంకట్, దేవయ్య, స్వామి, సాయిలు నాయీ తదిత రులు పాల్గొన్నారు.

పాలపిట్ట పార్కు పనివేళలు

గచ్చిబౌలి: కొత్తగూడలోని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించే పాలపిట్ట పార్కు పనిచేయు వేళలు..

- ఉదయం..6 గంటల నుంచి 10 గంటల వరకు
- సాయంత్రం..3 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు

సైకిళ్ల అద్దె వివరాలు..

- అడల్ట్స్/కిడ్స్/ఓన్ సైకిల్
- ప్రతి గంటకు రూ.59 చార్జీ
- నెలవారీ పాస్ రూ.944 (నెలవారీ చార్జీ)

ఏఎంఅండ్‌హెచ్‌ఓపై బదిలీ వేటు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి సర్కిల్–20 ఏఎంఅండ్‌హెచ్‌ఓ డా.నగేష్‌పై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ బదిలీ వేటు వేశారు. ఆయన స్థానంలో యూసుఫ్‌గూడ సర్కిల్ ఏఎంఅండ్‌హెచ్‌ఓగా పని చేస్తున్న డా.కె.ఎస్.రవికుమార్‌ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధ వారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ దుర్గం చెరువు రోడ్డును సందర్శించిన అనంతరం వెస్ట్ జోనల్ కార్యాలయంలో అధికారులతో శానిటేషన్‌పై సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. కమిషనర్ ఆదేశాలతో దుర్గం చెరువు రోడ్డులో తోపుడుబండ్లను ఆగమేగాల మీద తొలగించారు. ఇదే విషయంలో బదిలీ వేటు పడిందనే చర్చ జరుగుతోంది. కాగా డా.కె.ఎ స్.రవికుమార్ గతంలో శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లలో సుదీర్ఘ కాలం పని చేశారు. గురువారం ఆయన ఏఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు తీసుకున్నారు.

సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా



బాలానగర్ డివిజన్‌లోని సమస్యలను బండి రమేష్‌కు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని కూకట్‌పల్లి కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలోని బస్తీ, కాలనీలోని సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై బండి రమేష్ మాట్లాడుతూ... సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా మన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధ ర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్య క్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఫిషర్ మేన్ కమిటీ వైస్‌చైర్మన్ ఆకుల నరేందర్, మోహ న్‌రెడ్డి, తిరుపతయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హోమ్ టుడే సోఫా మేళా



సోఫా మేళాను ప్రారంభిస్తున్న ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కన్నా పీరన్

కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ది చెన్నై సిల్క్స్ బిల్డింగ్‌లో హోమ్ టుడే ఫర్నిచర్‌లో గురువారం సోఫా మేళా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎ.కన్నా పీరన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మేళాను పురస్కరించుకొని జోధ్‌పూర్ సోఫా, క్యాసినో సోఫా, ఫ్యాబ్రిక్ కార్నర్ సోఫాలతో పాటు పలు రకాల సోఫాలు, ఫర్నిచర్‌పై 50 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సరికొత్త డిజైన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఆర్.మహేష్, మేనేజర్లు త్యాగరాజన్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. – మూసాపేట

పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



దత్తాత్రేయకాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఏఈ శ్రావణి

ఆల్విన్‌కాలనీ: దత్తాత్రేయకాలనీలో సీసీ రోడ్ల కోసం గతంలో రూ.35ల క్షల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం ఏఈ శ్రావణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్తాత్రేయ కాలనీలో చాలా వరకు సీసీ రోడ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్‌గౌడ్, మురళీ కృష్ణ, శ్రీధర్, శేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ.. కబడ్డీ

- బాచుపల్లి వేదికగా జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు
- చాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- అర్జున అవార్డు గ్రహీతలకు సత్కరించిన అతిథులు



కాసాని కౌసల్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తదితరులు



జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న తెలంగాణ జట్టు

నిజాంపేట్: కాసాని కౌసల్య ముదిరాజ్ మెమో రియల్ 49వ జూనియర్ నేషనల్ కబడ్డీ చాంపి యన్‌షిప్–2024 గురువారం రాత్రి బాచుప ల్లిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు 30 రాష్ట్రల నుంచి బాల, బాలికల జట్లు వచ్చాయి. మొత్తం 60 జట్లు పోటీల్లో పాల్గొంటాయని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ కబడ్డీ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్యానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రముఖ్య అతిథిగా హాజ రైన రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మార్ కాసాని కౌసల్య చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అతిథులకు అభివాదం తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.

- అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను బాచుపల్లిలో నిర్వహి స్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ సత్తా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే కొత్త క్రీడా పాలసీని ప్రకటిస్తారని తెలిపారు. గతం లో టీవీల్లో క్రికెట్ చూసేవాడినని, ప్రస్తుతం లైవ్‌లో ప్రో కబడ్డీ పోటీలు చూడటం సంతో షంగా ఉందన్నారు.
- మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్యానేశ్వర్ మాట్లా డుతూ ...కబడ్డీ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలన్నారు. కబడ్డీ క్రీడా కారులను ప్రోత్సహించేందుకే ఈ పోటీలు నిర్వహించామన్నారు. సీనియర్ క్రీడాకారులకు ప్రో కబడ్డీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అర్జున అవార్డు గ్రహీ తలు రోమా సర్కార్, నితా, అనూప్ తదితరు లను సన్మానించారు.
- ఈ కార్యక్రమంలో ఏకేఎఫ్ఐ ఉపాధ్యక్షుడు కాసాని వీరేష్‌ముదిరాజ్, మాజీ మంత్రి వేణు గోపాలాచారి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్‌రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, కాసాని శిరీష, చిట్ల దివాకర్, సురేష్‌రెడ్డి, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గోవా రాష్ట్ర బాలికల జట్టుతో స్పీకర్, నిర్వాహకులు

వ్యసనాలకు అలవాటుపడి..

- ద్విచక్రవాహనాలు దొంగిలించిన కేసులో ముగ్గురికి రిమాండ్
- రూ.5.50 లక్షల విలువ గల వాహనాలు స్వాధీనం

మాదాపూర్: వ్యసనాలకు అలవాటుపడి ద్విచక్ర వాహనాలను దొం గిలిస్తున్న ముగ్గురిని గురువారం మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ గోదావరికి చెందిన ముగ్గురు నరాల శెట్టి జయసూర్య(20) మోతీనగ ర్‌లో ఉంటూ ఆఫీస్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు. వాసంశెట్టి మణికంఠ శ్రీనివాసులు(20) మాదాపూర్‌లోని పర్వత్‌నగర్‌లో నివాసముంటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. కె.సతీష్(22)నార్సింగ్‌లో నివాస ముంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరంతా ఈనెల 1వ తేదీ సాయంత్రం 6గంటలకు ద్విచక్రవాహనంపై వస్తుండగా తనిఖీల్లో భాగంగా వాహన పత్రాలను చూపించమని అడుగగా తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి రూ.5.50 లక్షల విలువగల ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.